సూర్య 18వ వసంతంలోకి

www.suryaa.com

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 పేజీలు - 8




## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఆహ్వాన పత్రిక

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం తేది 01.03. 2025 నుండి 11.03.2025 శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు పురస్కరించుకొని శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములకు విచ్చేయ వలసిన దిగా జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణా రాష్ట్ర గవర్నర్‌ని భాస్కర్ రావు కార్యనిర్వాహణాధికారి రాజ్ భవన్ యందు కలిసి ఆహ్వాన పత్రిక అందజేసినారు.

## పోలింగ్ బూత్‌ను పరిశీలించిన ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 160 పోలింగ్ స్టేషన్‌లో 117 మంది ఓటర్లు సద్వినియోగం చేసుకోవల్సి ఉండగా 72 మంది పురుషులు, 41 మంది మహిళలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మొత్తం 113 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 96.58 శాతంగా ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. చివ్వెంల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నందు ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సందర్శించి పోలింగ్ సరళి, పోలీసు బందోబస్తు పరిశీలించారు. ఎస్పీ వెంట తహశీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ దయాకర్, స్థానిక ఎస్సై మహేశ్వర్ ఉన్నారు.

## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తోరణ పూజ

వివరాలు 8లో

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

**- 94.6% పోలింగ్**

**- మార్చి 3న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్**

**- పోలింగ్ కేంద్రాలను వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి**

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన తర్వాత జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల, సెయింట్ అల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాక పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు,పోలింగ్ నమోదు, తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోకి వచ్చే 12 జిల్లాల పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అన్ని జిల్లాల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని సాంకేతికంగా పర్యవేక్షించడం జరిగిందని, సాంకేతికత వల్ల ఇది చాలా సులభం అయిందని తెలిపారు. తనతో పాటు, అదనపు కలెక్టర్, ఏఆర్ఓ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వారి ఏఆర్ఓలు ఇతర బృందాలు పూర్తిగా సహకారం అందించి సమన్వయంతో పని చేయడం జరిగిందని తెలిపారు. 12 జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగడం తమకు సవాల్‌గా ఉన్నప్పటికీ అందరి సహకారంతో ఎన్నికలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల. లెక్కింపు కు సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావివద్ద ఉన్న గోదాములో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్కార్ట్ ఏర్పాటు, బందోబస్తును ఏర్పాటు చేశామని, మార్చి 3న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ జరగనుందని ఆమె తెలిపారు. వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా నియోజక వర్గ వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు 16.78% ఓట్లు



నమోదు కాగా ,మధ్యాహ్నం 12 గంటలకు 48.68%, 2 గంటలకు 76.33% పోలింగ్ ముగిసే 4 గంటల సమయానికి 93.55% ఓట్లు నమోదయ్యాయి. నల్గొండ జిల్లాలో 94.66% పోలింగ్ కాగా సూర్యాపేట జిల్లాలో 94.97%, యాదాద్రి భువనగిరి జిల్లాలో 96.54% ఓట్ల శాతం నమోదయింది. కాగా నల్గొండ జిల్లా వరకు మాత్రమే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించినట్లయితే ఉదయం 10 గంటలకు 20.31%, మధ్యాహ్నం 12 గంటలకు 55.48%, మధ్యాహ్నం 2:00కు 80.61 శాతం, సాయంత్రం 4 గంటలకు 94.6% ఓట్లు పోలయ్యాయి. అదనపు కలెక్టర్, వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్ఓ జె.శ్రీనివాస్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన పులిగిల్ల బాలయ్య



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాదులోని క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా ఎంపీని కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చేసినందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో వారి ఆలోచన విధానంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగలను జరిగినందుకు ముఖ్యమంత్రికి భువనగిరి ఎంపీకి కూడా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ బర్రె రాజ్ కుమార్, భువనగిరి మండలం చైర్మన్ బుచ్చల మైసయ్య మరియు పెద్ద అంబర్పేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు, రాజి రెడ్డి, తదితరులు కలవడం జరిగింది.

# జిల్లాలో 2530 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట ఆనంద విద్యా నిలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పరిశీలించారు. ఏవిఎం పోలింగ్ కేంద్రంలో 991 ఓట్లకు గాను 935 ఓట్లు పోలయ్యాయి, దానిలో పురుషులు 548, స్త్రీలు 387 ఓట్లు వేశారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2664 మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 2530 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, డిఎస్పీ రవి, తహశీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ ప్రాచీన శివరామ క్షేత్ర ఆలయంలో అన్నప్రసాద వితరణ

## – ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## – ముచ్చ పోతుల శ్రీనివాస్ గీతమ్మ దంపతులు ఆధ్వర్యంలో అన్నదానం





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ప్రాచీన శివరామ క్షేత్ర ఆలయంలో బుదవారం రాత్రి మహ శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాత్రి పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లకు తలంబ్రాలు సమర్పించి మొక్కును చెల్లించుకున్నారు. మహ శివరాత్రి పర్వదిన సందర్భంగా జాగరణ విరమించిన భక్తులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారి ముచ్చపోతుల శ్రీనివాస్ గీతమ్మ దంపతులకు వైవేద్యం సమర్పించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానము నిర్వహించిన ముచ్చపోతుల శ్రీనివాస్ గీతమ్మ దంపతులను స్థానిక కాంగ్రెస్ నాయకులు భక్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మునుగోడు మాజీ సర్పంచ్ మీర్యాల వెంకన్న, మాజీ కో అప్షన్ సభ్యులు పాలకూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి

# బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామంలో మార్చి 4 నుంచి 12 వరకు నిర్వహించే శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం స్వామీ అమ్మవార్ల అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మునుకుంట్ల కిష్టయ్య,మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బోయ గాలయ, వేముల యాదగిరి, కోనేటి భూమయ్య, జాజుల శంకరయ్య,మునుకుంట్ల గోపాల్, పంతంగి రవి, నందిపాటి వెంకన్న, జాజుల నరసింహ, భీమనపల్లి కిష్టయ్య, భీమనపల్లి నరసింహ, బింగి శంకరయ్య, ఉమ్మెంతల మల్లయ్య, మేకల శేఖర్, వీరుడి శేఖర్, జాజుల సాయి, సింగిల్ మెట్ల బిక్ష తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన భ్రమరాంబా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా పార్వతీ పరమేశ్వర కళ్యాణం బుధవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి జరిగిన మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అనంతరం స్వామివారిని, అమ్మవారిని కళ్యాణ మూర్తులుగా ముస్తాబు చేశారు. ముందుగా అమ్మవారిని పల్లకిలో, స్వామివారిని నంది వాహనం పైన వేంచింపజేసి దివిటీ ఉత్సవం, ఎదుర్కోళ్ళు కన్నుల పండుగగా జరిపారు. వేదపండితుల వేదమంత్రోచ్చారణతో గణపతి పూజా, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, కన్యాదానము, ప్రవర, జీలకర్ర బెల్లము, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి వైదిక క్రతువులను జరిపారు. దేవాలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ, వేదపండితులు కొంకపాక పురుషోత్తమ శర్మ, మహంకాళి రాకేశ్ శర్మ, ముదుంబ విష్ణు, లక్ష్మణాచార్య మంత్రాలతో, వ్యాఖ్యానంతో కన్నుల పండువగా జరిపారు. స్వామివార్లకు నూతన పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను యాదా శ్రీనివాసరావు–మీనా, ఉపేందర్–సంగీత, గుండపనేని వెంకట సత్యనారాయణ – సునీత, కుక్కడపు కోటేశ్వరరావు – కవిత దంపతులు అందజేశారు.కార్యక్రమంలో వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ అమరనాయని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, కోదాడ సొసైటీ డైరెక్టర్ బుడిగె నాని, గుండపనేని ప్రభాకరరావు దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, వేంకటేశ్వర్లు, సత్యనారాయణ, వీరబాబు కోటేశ్వరరావు, మధు, కొండలు, యాదగిరి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరిన విజయానంద్





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిఆర్‌టియు మండల అధ్యక్షులు పసల విజయానంద్ ఓటర్లను కోరారు. అనంతరం విజయానంద్ మాట్లాడుతూ శ్రీపాల్ రెడ్డి విజయం సాధిస్తే ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతాడని అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులకు సంబంధించిన జీవోలపై మాట్లాడే వ్యక్తి శ్రీపాల్ రెడ్డి అని ఆయన అన్నారు. ఓటర్లు కూడా తమ ఓటు హక్కు ను ప్రశాంతంగా వినియోగించుకున్నారని అధికారులు పకడిబందిగా ఏర్పాటు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, నాయకులు బత్తిని సహదేవ్, తుమ్మల యుగేందర్ రెడ్డి, బత్తిని సత్యనారాయణ, కాసుల వెంకన్న గౌడ్, గుండాల సాయి, పబ్బు శేట్టయ్య, పిఆర్ టియు ఉపాధ్యాయులు ఆయాజ్ స్వామి రాజ్ రమేష్ పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

# మైసయ్యకు నివాళులర్పించిన పలువురు ప్రముఖులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మచ్చ మైసయ్య అనారోగ్యంతో మరణించారు. చనిపోయిన విషయం తెలిసిన వెంటనే శ్రీ మత్స్యగిరిగుట్ట దేవాలయ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని మైసయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ జడిగె బిక్షపతి, మాజీ ఎంపీటీసీ రమేష్, మాజీ ఉపసర్పంచ్ విష్ణు, మాజీ పాల సంఘం చైర్మన్ సురేందర్, ముద్దసాని శేఖర్ రెడ్డి, ముత్యాలు, దుర్గయ్య, చంద్రయ్య, మచ్చ నవీన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో మచ్చ



మైసయ్య అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందాడు మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సందర్శించి మైసయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మొగిలిపాక గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య గౌడ్, పార్టీ నాయకులు ముద్దసాని రఘుపతి రెడ్డిగారు యాస అంజిరెడ్డి మరియు, వెలుసోజు నరేందర్ చారి,మొగిలిపాక పాపయ్య, జడిగే వెంకన్న, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం

## – ఎస్ఐ ప్రవీణ్ కుమార్



మునగాల, మేజర్‌న్యూస్ : ఆన్‌లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతుంది. సులభంగా డబ్బులు సంపాదించొచ్చని ఆశతో యువత బెట్టింగులు ఆడుతున్నారని. గురువారం మునగాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో అమూల్యమైన సందేశాన్ని యువతకు తెలియపరిచారు. అలాగే యువత ఆన్లైన్ బెట్టింగులకు బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారని తెలిపారు. అప్పులను ఎలా తీర్చాలో అర్థం కాక చివరికి యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. యువత ఇబ్బందులు పడటమే కాకుండా కుటుంబం మొత్తాన్ని అప్పుల ఊబిలోకి నేడుతున్నారని అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగులలో ఎక్కువగా విద్యార్థులు, యువకులు ఉంటున్నారని తెలిపారు. శ్రేయోభిలాషులు, పోలీసులు ఎంత హెచ్చరించినా బెట్టింగుకు బానిసైన వారు వినే పరిస్థితిలో ఉండటం లేదు. అప్పుల ఊబిలో కూరుకు పోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తున్నారు. చివరకు ఆస్తులు అమ్మిన సరిపోని అప్పులు చేస్తున్నారని చివరకు కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు పెరిగిపోయాయి అన్నారు. నేటి యువత టెక్నాలజీ అరచేతిలోకి వచ్చేసింది అని. చదువును పక్కన పెట్టి మరి స్మార్ట్ ఫోన్ లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ ఊరించే ప్రకటనలకు ఆకర్షితులవుతున్నా రని. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్ లపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు అవగాహన కల్పిస్తున్నాం. యువత ఆన్లైన్ గేమ్స్ కు బానిస కావడం వారి భవిష్యత్తుకు ప్రమాదకరం. పిల్లలపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని ఎప్పటికప్పుడు వారిపై పర్యావేక్షించాలని తెలిపారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం



మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయం నందు మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణాన్ని తిలకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, రాధాకృష్ణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ తీరును పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికలకు గాను జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాలలోని సీసీ కెమెరాల ద్వారా పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. అలాగే ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలుసుకున్నారు. జిల్లాలో 2664 ఓట్లకు గాను 2530 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరెండెంట్ శ్రీనివాసరాజు, ఈడీఎం గఫార్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘంలో 21 మందికి స్థానం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్య వర్గంలో నేరేడుచర్లకు చెందిన 21 మందికి స్థానం లభించింది. జిల్లా ఉపాధ్యక్షులుగా రాచకొండ రామ్మోహన్‌రావు,రాచకొండ శ్రీనివాసరావు, పోలా విశ్వనాథం, తడకమళ్ల నరసింహాస్వామి, భువనగిరి అంజయ్య, రాచకొండ నాగమాధవరావు, కందిబండ శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఊటుకూరి నటరాజ్, మాశెట్టి సైదయ్య, నీలా శ్రీనివాస్, గోళ్ల సుధాకర్,ఈగ శ్రీనివాసరావు, కొత్తా లక్ష్మణ్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఉప్పల పుల్లయ్య, గజ్జల కోటేశ్వరరావు, మురారిశెట్టి రమేష్,దామెర సత్యనారాయణ, యాదా ఎల్లయ్య, జూలూరి అశోక్, గెల్లి యోగానందంలను నియమిస్తూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.



# బిజెపిని గెలిపిస్తే దేశ భవిష్యత్తు

## మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : దేశంలో భారతీయ జనతా పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే దేశ భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ రామ్ చందర్ రావు అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా పట్టణ అధ్యక్షులు రత్నపురమ్ బలరాం వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొం డ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా పులి సర్వోత్తమ్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడం సంతోషకరమని జిల్లా ఉపాధ్యాయులు వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని ఉపాధ్యాయుల సమస్య లపై తెలంగాణ ప్రభుత్వంలో వారికి తగిన విధంగా న్యాయం చేయగల వ్యక్తి పులి సర్వోత్తమ్ రెడ్డి అటువంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. అనంతరం భువనగిరి ఓటింగ్ సరళి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ ప్రబారి వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్, ఎన్నికల అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా, సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పాదరాజు ఉమా శంకర్ రావు, కోళ్ల బిక్షపతి, వైజయంతి, నీలం రమేష, పోకల రవీందర్, నల్ల మాస వెంకటేష్, ఆకుతోట రామకృష్ణ, రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, ఆంజనేయులు, కొల్లోజు సతీష్, మంగు నరసింహారావు, కానుకుంట్ల రమేష్, తుమ్మల నాగేష్, కొలిచాలిమా మల్లికార్జున్, కానుకుర్తి నవీన్, ఎరుపుల శివ తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ సరుకుల పంపిణీ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అల్ ఇమాం విద్యా సంస్థ (అల్ ఇమాం ఎడ్యుకేషన్ సొసైటీ) ప్రతినిధి షహీద్ ఫహీం హైదరాబాద్ ఆర్థిక సహాయంతో పేద ముస్లిం మైనార్టీలకు రంజాన్ సరుకులు (గిఫ్ట్ ప్యాకేజ్)లు పంపిణీ చేశారు. గురువారం భువనగిరిలోని పారిశ్రామిక వాడ (ఇండస్ట్రియల్ ఏరియా)లో అల్ ఇమాం సంస్థ ఉపాధ్యక్షుడు, భువనగిరి ప్రాజెక్టు ఇంఛార్జి సయ్యద్ రజా హుస్సేన్ ఆధ్వర్యంలో సుమారు 250 మంది పేదలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకేజ్ లు పంపిణీ చేయనున్నారు. పవిత్ర రమజాన్ మాసంలో అందరితో సమానంగా పేదలు సైతం ఉపవాస దీక్షలు (రోజాహ్) పాటించాలని పేర్కొన్నారు. 5కిలోల బియ్యం, 5కిలోల గోధుమపిండి, 1కిలో మంచి నూనె, పప్పు, శక్కర, ఉప్పు, కారం తదితర సరుకులు సుమారు ఒక్కో కుటుంబానికి రూ. 2వేలు విలువ చేసే గిఫ్ట్ ప్యాకేజ్ ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సయ్యద్ అద్నాన్ రజా,షియా ముస్లిం పెద్దలు లాయఖ అలీ పాల్గొంటున్నారు.

# ప్రభుత్వ భూములను దళితులకు పంచాలి

## డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్




వలిగొండ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మిగులు భూములను దళితులకు పంచాలి దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారా లను అరికట్టాలని, దళితుల హక్కుల కోసం పటిష్ఠంగా తీసుకువచ్చిన అనేక చట్టాలు అమలు కాకుండా దళితుల జీవితాలు దుబ్బరంగా ఉన్నాయని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రములో దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) జిల్లా సమావేశం కచపాక దయాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతు ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా దళితులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు సాగుభూమి నివాసయోగ్యమైన భూములను ఇస్తామని వాగ్దానం చేసింది. దాని అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన హక్కులు, ఆవకాశాలను బిక్షగా కాకుండా హక్కుగా ప్రభుత్వాలు, అధికారులు అమలు చేసే విధంగా డిహెచ్‌పిఎస్ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాల న్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు కట్ల యాదగిరి, ఇంజ హేమలత, కొమ్ము బాల నరసింహా, వీసం గాలయ్య, ఇంజ శ్రీనివాస్, సలిగంజి నరసింహ, రుద్ర పెళ్లి శ్రీనివాస్, యుగంధర్, నరసింహ, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# బిటి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః గుంపుల తిరుమలగిరి నుండి భక్తళాపురం వయా నేలమర్రి గాజులమల్కాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురు వారం పెన్‌పహాడ్ మండలం భక్తళాపురం గ్రామం నేలమర్రి సరిహద్దులో సిపిఎం ఆధ్వర్యంలో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుంపుల తిరుమలగిరి నుండి భక్తళాపురం, నేలమర్రి వయా గాజుల మల్కాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణం కోసం 3 కోట్ల 60 లక్షల వరకు నిధులు మంజూరు చేసి టెండర్ కూడా వేసి కాంట్రాక్టర్ పనులు దక్కించుకున్న కానీ గత రెండు సంవత్సరా లుగా రోడ్డు నిర్మాణం చేపట్టకుండా జాప్యం చేయడం వల్ల నిధులు వెనుకకు పోయే ప్రమాదం ఉందని అన్నారు. మూడు మండలాల పరిధిలోని పెన్‌పహాడ్, చివ్వెంల, మునగాల మండలాలకు చెందిన గుంపుల తిరుమలగిరి, భక్తళాపురం, రంగయ్య గూడెం, నేలమర్రి, గాజుల మల్కాపురం గ్రామాలకు సుమారు 11వేల జనాభా రాకపోకలకు సంబంధించిన విషయాన్ని ప్రభుత్వం, కాంట్రాక్టర్లు గాలికి వదిలి వేయ డం సిగ్గు చేటన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని టెండర్ వేసిన కాంట్రాక్టర్‌కు నోటీస్ పంపించి వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని లేకుంటే టెండర్ రద్దు చేసి కొత్తగా టెండర్‌కు కాల్‌ఫర్ చేయాలని కోరారు. లేకుంటే మూడు మండలాలలోని ఐదు గ్రామాల ప్రజలు ఐక్యమై రాజకీయాలకు అతీతంగా దశల వారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు జుట్టుకొండ గణేష్, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి ఇరుగు రమేష్, బుస్సా రామయ్య, నెమ్మాది వీరయ్య, గోపాల్‌దాస్ శ్రీరాములు, సుంకరి వెంకటేశ్వర్లు, కిరణ్, నెమ్మాది నవీన్, పాపయ్య, జ్యోతిబసు, చిరు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా 67 ఓటర్లు ఉండగా 66 మంది మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి సుధాకర్ తెలిపారు. చండూరు రెవెన్యూ అధికారి శ్రీదేవి, తహసిల్దార్ బక్క శ్రీనివాసులు పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించారు. పోలింగ్ పరిసర ప్రాంతాల్లో ఎలాంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ బ్యాలెట్ బాక్స్‌లకు సీల్ వేసి ప్రత్యేక వాహనంలో నల్గొండకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. సీనియర్ ఉపాధ్యాయులు కళా శ్రీనివాస్, మాస బాలరాజు, కృష్ణారెడ్డి, సులేమాన్, నాగయ్య తదితరులు ఉన్నారు.

**నూతనకల్ :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



పోలింగ్ గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మండల తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఓటర్లు మొత్తంగా 41 మంది కాగా, పురుషులు 32 మందికి 30 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మహిళలు 9 మందికి 9 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, కాగా మొత్తంగా 41 ఓట్లకు గాను 39 ఓటర్ల ఓట్లు నమోదైనట్లు, 95% ఓటింగ్ జరిగినట్లు వారు తెలిపారు.పోలింగ్ కేంద్రాన్ని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవరావు పరిశీలించినట్లు వారు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను విధించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా పోలీస్ అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**మునగాల :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ




ఎన్నికల పోలింగ్ గురువారం మునగాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ముగిసే సమయానికి పురుషులు 40 మంది మహిళలు 16 మంది మొత్తం 56 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని 86.15 శాతం పోలింగ్ జరిగిందని సీఈఓ స్వర్ణలత తెలిపారు. పర్యవేక్షణలో ఎమ్మార్వో ఆంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** ప్రశాంత వాతావరణంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిం



చినట్లు భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా భువనగిరి ఆర్డీవో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. తుర్కపల్లి మండల మండలంలో 127 పోలింగ్ బూత్ లో 13 మంది ఓటర్లకు గాను 12 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ శాతం 92.31గా నమోదయింది. పదిమంది పురుషులకు పది మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముగ్గురు మహిళలకు ఇద్దరు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి వాంఛనీయ సంఘటన జరగకుండా మండల ఎస్సై మొహమ్మద్ తక్యుద్దీన్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల నియమ నిబంధనలకు అతిక్రమిస్తే ఎవరినైనా సహించేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుగులోతు దేశ్య నాయక్, ఆర్ఐ జహంగీర్, సిహెచ్ఓ రాజయ్య, ఎన్నికల సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



**మేళ్లచెర్వు :** ఉమ్మడి నల్లగొండ, వరంగల్,ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నందు ఉదయం 8 గంటల నుండి 4 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ జరిగింది. 21 మంది ఓటర్ల గాను 20 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పోలింగ్ అధికారులు తెలిపారు. 15 మంది పురుషులు, 5 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు





ప్రశాంతంగా జరిగాయి. పెన్‌పహాడ్ జడ్‌పి హైస్కూల్ నందు 151 పోలింగ్ స్టేషన్‌లో 52 మంది ఓటర్లు సద్వినియోగం చేసుకోవల్సి ఉండగా 36 మంది పురుషులు, 13 మంది మహిళలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పెన్‌పహాడ్ సూర్యాపేట టూ టౌన్ ఎస్సైలు గోపికృష్ణ, సైదులు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ అనంతరం ఓటింగ్ బాక్సులను నల్లగొండకు తరలించినట్లు రూట్ ఆఫీసర్ సైదులు తెలిపారు.

**మోత్కూర్ :** నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 132వ పోలింగ్ కేంద్రంలో గురువారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 70 మందికి గాను 67 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 49 మంది పురుషులకు 48 మంది, 21 మంది స్త్రీలకు 19 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు, 95.71% నమోదైనట్లు ప్రిసైడింగ్ అధికారి సత్యనారాయణ తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని ఏసీపీ మధుసూదన్ రెడ్డి, తహశీల్దార్ రాంప్రసాద్ తదితరులు సందర్శించి పర్యవేక్షించారు.

**రాజపేట :** టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ రాజాపేట మండలంలో ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు ముగిసింది. రాజపేట మండలంలో 46 మంది ఓటర్లు ఉండగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజపేటలో 100% ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల ఇంచార్జ్, ఇంచార్జ్ తాసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ






ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో హుజూర్‌నగర్ డివిజన్‌లో95.03 శాతం పోలింగ్ నమోదు అయింది. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.కాగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని మండల తహసీల్ధార్ నాగార్జునరెడ్డి పరిశీలించారు. డివిజన్‌లో మొత్తం 465 ఓట్లు ఉండగా అందులో 44o పోలయ్యాయి. మండలాల వారీగా నమోదైన ఓట్ల వివరాలు. హుజూర్‌నగర్ మండలంలో 178 ఓట్లు, మఠంపల్లిలో 34, గరిడేపల్లిలో 89, నేరేడుచర్లలో 88, మేళ్లచెర్వులో 20, పాలకవీడులో20, చింతలపాలెంలో 11 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ ముగిసి నంతరం బ్యాలెట్ బాక్సులను పటిష్ట పోలీస్‌బందోబస్తు మధ్య సీల్ వేశారు. మార్చి 3వ తేదీన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కౌంటింగ్ జరగనున్నది.

# కబడ్డీ, కోలాటం పోటీలు ప్రారంభం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నాగులపహాడ్ త్రికుటేశ్వర ఆలయం జాతరలో గురువారం ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి గ్రామీణ కబడ్డీ, కోలాటం పోటీలను ఉత్సవ కమిటి చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, గౌరవ అధ్యక్షుడు కొండ జానకిరాములు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగందర్ ప్రారంభించారు. క్రీడలను జాతరకు వచ్చిన భక్తులు ఆసక్తిగా తిలకించారు. దేవాలయంలో అభిషేకాలు రాత్రి సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి వైస్ చైర్మన్ ఒగ్గు దేవయ్య, కమిటి సభ్యులు ఒగ్గు సతీష్, రాయి రమేష్, మచ్చ బక్కయ్య, సంకరమద్ది జగ్గారెడ్డి, మీసాల సోమయ్య, ఎదుళ్ల రాంరెడ్డి, జగ్గారెడ్డి, రాయిలి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, కాంతారెడ్డి, శ్యామ్‌సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవివనితా క్లబ్ ఆధ్వర్యంలో

# భక్తులకు పండ్ల పంపిణీ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని శివాలయంలో వాసవి, వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో గవర్నర్ రాచకొండ విజయలక్ష్మిలు గురువారం భక్తులకు మంచినీళ్లు, అరటిపండుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో అరుణకుమారి, గెల్లి లక్ష్మీనరసింహారావు, ఈగ శ్రీనివాస్, సుమంత్ పాల్గొన్నారు.



# సనత్ నగర్ డివిజన్‌ను ఆణిముత్యం చేశాం

## -కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



అమీర్ పేట,మేజర్ న్యూస్:బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో సనత్ నగర్ డివిజన్ ను ఆణిముత్యంగా చేశామని స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు.

డివిజన్ పరిధిలో రెండు ప్రాంతాల్లో రూ.77.5లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఓ రోల్ మోడల్ గా తయారు చేశారన్నారు. అందులో సనత్ నగర్ డివిజన్ ను ఆణిముత్యంగా మార్చడంలో ఎంతో సహకరించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,జిహెచ్ఎంసీ ఏఈ జమీన్ భాషా,డబ్ల్యూఐ భాస్కర్, జెక్ కాలనీ ప్రతినిధులు డాక్టర్ మల్లు ప్రసాద్,సి.అనంత రెడ్డి,మాజీ వార్డుసభ్యుడు పి.మల్లా రెడ్డి,చందు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్జా ఖలీల్ బేగ్,షౌకత్,జి.రాజు,వసీం,ఇబ్రహీం,పురుషోత్తం,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మీ నగరంలో ఒకే రోజులో ఏసి, ఎయిర్ కూలర్ డెలివరీని అందిస్తోన్న క్రోమా

### సాయంత్రం 6 గంటలకులోపు ఆర్డర్ చేయండి, ఎంపిక చేసిన ఎయిర్ కండిషనర్లు, ఎయిర్ కూలర్లను ఒకే రోజులో డెలివరీ పొందండి



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఈ వేసవిలో, క్రోమా మీ నగరంలో ఒకే రోజులో ఎయిర్ కండిషనర్లు మరియు కూలర్ల డెలివరీతో వేడిని అధిగమించడాన్ని సులభతరం చేస్తోంది. గాడ్జెట్లు మరియు చిన్న ఉపకరణాల కోసం దాని త్వరిత డెలివరీ సేవ యొక్క విజయంపై ఆధారపడి, వినియోగదారులు ఇప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణ శీతలీకరణ సౌకర్యాన్ని ఆస్వాదించవచ్చు!సౌకర్యవంతమైన రీతిలో ఓమ్నిఛానల్ షాపింగ్ అనుభవాన్ని అందించాలనే తమ కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా, క్రోమా ఇప్పుడు మీ సమీప దుకాణాలలో, క్రోమా. కమ్ మరియు టాటా న్యూ యాప్ ద్వారా సాయంత్రం 6 గంటలకు లోపు ఆర్డర్ చేసిన ఎంపిక చేసిన ఏసి లు మరియు ఎయిర్ కూలర్లను ఒకే రోజులో డెలివరీలను అందిస్తోంది. ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ (క్రోమా) సీఈఓ శిబాషిష్ రాయ్ మాట్లాడుతూ, ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ, ఏసి మరియు ఎయిర్ కూలర్ల ను ఒకే రోజులో డెలివరీ చేయటమనేది, మీకు మరింత దగ్గరగా క్రోమాను తీసుకురావడానికి మేము చేస్తోన్న ప్రయత్నాలలో భాగం. దేశవ్యాప్తంగా 28 నగరాల్లో ఒకే రోజు డెలివరీలను అందించనున్నామని వెల్లడించేందుకు మేము సంతోషిస్తున్నాము అని అన్నారు. ఈ వేసవి వేడిని అధిగమించండి ! ఏసిలు మరియు కూలర్లపై అదే రోజు డెలివరీని ఆస్వాదించడానికి మరియు ఆలస్యం చేయకుండా సౌకర్యాన్ని ప్రాధాన్యతగా చేసుకోవడానికి మీ సమీపంలోని క్రోమా స్టోర్లలో లేదా క్రోమా.కామ్ మరియు టాటా న్యూ లో ఆన్లైన్లో షాపింగ్ చేయాలనీ కోరారు.

## అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరాదారుడు అరెస్టు....41కిలోల గంజాయి స్వాధీనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్,హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు.సంయుక్తంగా మధురానగర్ పోలీసులతోకల్సి అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తున్న ఓ ఘరానా అంతర్ రాష్ట్ర నిందితుడిని,డెలివరి బాయ్‌ను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....మధురానగర్ పి.ఎస్. పరిధిలో కె.టి.ఎం.బైక్‌మీద 25 కిలోల గంజాయిని తరలిస్తున్న శ్రీనివాసులువద్దనుంచి బైక్‌తోపాటు కొంత నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కూకట్‌పల్లి ప్రాంతంలో శ్రీనివాసులు నివాసంనుంచి 15కిలోల గంజాయితోపాటు ఏలక్ట్రిక్ ప్యాకింగ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. పేర్కొన్నారు. శ్రీనివాసులు తక్కువ ధరకు గంజాయిని అరకు,ఒడిశా,వైజాగ్‌లనుంచి కొనుగోలుచేసి,వీటిని అధిక ధరకు తనకు తెలిసన వారికి అమ్ముతూ విలాసవంతమైన జీవితాన్ని గడిపేవాడని డి.సి.పి. తెలిపారు. తమ పోలీసులకు అందిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు శ్రీనివాసులు,అతడికి సహకరించిన డెలివర్ బాయ్‌ను అరెస్టుచేసి,వారివద్దనుంచి 41.3 కిలోల గంజాయిని,ఓ ఏలక్ట్రిక్ మిషన్,కె.టి.ఎం. బైక్,మూడు మొబైల్ ఫోన్లు,రూ.40,440ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు.ఇన్‌స్పెక్టర్ జి.ఎస్.డేనియల్,ఎస్.ఐ.సి. వెంకట రాములు, మధురానగర్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాస్ వర్మ,ఎస్.ఐ. శివశంకర్‌తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలి

### అధికారులను ఆదేశించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండలని జిహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. జోనల్, డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో అందుబాటులో ఉండలని, అధికారులు సిబ్బంది సమయ పాలన పాటించాలని అందుకు ఆర్టిఫీషియల్ ( ) సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.హెడ్ ఆఫీసులో హెచ్ఓడి లు కూడా అందుబాటులో ఉండేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. జోనల్, డిప్యూటీ కమీషనర్ కార్యాలయాల్లో కూడా సిసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఐటి అడిషనల్ కమీషనర్ ను కోరారు. హెడ్ ఆఫీస్ లో హెచ్ఓడి లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టి అదేవిధంగా జోనల్, డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలకు మీరే భాధ్యత కాబట్టి అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

## కన్నులపండువగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం



నల్లకుంట, మేజర్ న్యూస్: మహాశివరాత్రిని పురస్కరించుకుని నల్లకుంట లోని శంకరమఠం ప్రాంగణంలో గురువారం శివ పార్వతుల కల్యాణ మహోత్సవాని నేత్ర పర్వంగా నిర్వహించారు.వేద మంత్రాల నడుమ జరిగిన కల్యాణ మహోత్సవంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాస మూర్తి దంపతులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పండితులు వివాహ మంత్రాల పరామార్ధలను భక్త జనరంజకంగా వివరించారు.లోక కల్యాణం కోరకు దేవతల కల్యాణ మహోత్సవాలను నిర్వహించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయమని వేద పండితులు పేర్కొన్నారు

## 1న సనాతన ధర్మం పుస్తకావిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః యువకళావాహిని ఆధ్వర్యంలో శ్రీరాచకొండ మల్లికార్జునరావు రచించిన 'సనాతన ధర్మం' గ్రంథావిష్కరణ సభ మార్చి1న ఉదయం 10గం.లకు డా.కేవీ క్యాంపు కార్యాలయం లో ఏసీగార్డ్సులో నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి(రిటైర్డ్, ఐఏఎస్), సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు, డా.ఓలేటి పార్వతీశం, పి.రాజేంద్రకుమార్ సినీరచయిత, గుదిబండి వెంకటరెడ్డి(జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్) అతిథులుగా హాజరవుతున్నారు. గాయని సుప్రియా చక్రవర్తి బృందంచే సంగీత కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు లంకాలక్ష్మీనారాయణ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## బంగ్లాదేశీ యువతులతో అక్రమంగా వ్యభిచారం నిర్వహిస్తున్న గృహాలమీద దాడులు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంగ్లాదేశ్‌నుంచి వెస్ట్ బెంగాల్‌కు అక్రమంగా యువతులను,మైనర్లను తీసుకువచ్చి,వివిధ రాష్ట్రాలకు అమ్మాయిలను సరఫరా చేసి,రహస్యంగా వారిచేత వ్యభిచార గృహాలను నడుపుతున్న గృహాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేకంగా చాదర్‌ఘాట్,ఖైరతాబాద్ పోలీసులతోకల్సి దాడులు నిర్వహించి, 18 మంది బంగ్లా వలసదారులను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....వెస్ట్ బెంగాల్‌కు చెందిన రజత్ మండల్ (39),జలీల్ సర్దార్ (36),బిస్త గఫూజీ (18),కామరుల్ షేఖ్ (36),బంగ్లాదేశ్ నివాసి మహ్మద్ రోనీ ఖాన్ (28),వెస్ట్ బెంగాల్ నివాసి మహబుర్ సర్దార్ (35),అరోహి మండల్ (21),ముంబాయి నివాసి మహ్మద్ బిలాల్ రిజా ఉల షేఖ్ (34),ఇద్దరు మైనర్ బాలికలు,ఓ మైనర్ బాలుడు, బెంగాల్ నివాసి అజరుల్ సేఖ్(38),బంగ్లాదేశ్ నివాసి రాహుల్ షరీఫుల్ షేఖ్(26),రోహిత్ మండల్ (29),రితోయ్ ఇస్లాం(24),మౌసమి షేక్ (30),బాబు షేక్ (37),శథి ఆక్తర్(26)లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సౌత్ జోన్ టీమ్ పోలీసులు చాదర్‌ఘాట్,ఖైరతాబాద్ పోలీసులతోకల్సి ఈ ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బ్రోతల్ హౌజ్‌లమీద దాడులు నిర్వహించారు, రెండు గ్రూపులుగా ఏర్పడి సెక్స్ వర్కర్‌లతోకల్పి మొత్తం 18 మంది ఈ వ్యభిచార గృహాన్ని నడుపుతున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. వెస్ట్ బెంగాల్‌కు చెందిన కామరుల్ షేక్,అజరుల్ షేక్‌లుకల్సి ఓ పథకాన్ని రచించి, బంగ్లాదేశ్‌నుంచి వలసగా బెంగాల్‌లో స్థిరపడి ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్న అమాయక యువతులను,మైనర్ బాలికలకు ఆశ చూయించి, తమవద్ద పనిచేస్తే,అధికంగా డబ్బులు ఇస్తామని, వారిని తమకు తెలిసిన అనుచరులకు అప్పగించి,వారిచేత అక్రమంగా వ్యభిచారం,మసాజ్‌లు నిర్వహిస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, అక్రమంగా నిర్వహిస్తున్న బ్రోతల్ హౌజ్‌లపై దాడులు నిర్వహించి,18 మందిని అరెస్టుచేసినట్లు వారిలో కొందరు మైనర్ బాలికలు,బాలుడుకూడ ఉన్నారని అదనపు డి.సి.పి. తెలిపారు. అరెస్టు అయిన వారిలో రితతై ఇస్లాం, మహ్మద్ రోనీ ఖాన్, జలీల్ సర్దార్, రజత్ మండల్‌లమీద తుకారాం,ఓ.యు.,రాజేంద్రనగర్ పి.ఎస్.లలో దకాయితటీ,పోస్కో చట్టంకింద కేసులుకూడ నమోదు అయినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర, ఇన్స్పెక్టర్లు ఎం. రాజు,ఎస్. రాజశేఖర్,ఎస్.ఐ.లు కె. నర్సింహులు,ఎం. మహేష్, జి. ఆంజనేయులు,ఎన్. నవీన్‌తోపాటు పోలస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వాటర్ ట్యాంకర్లతో పొలానికి నీటిని అందిస్తున్న మహిళా రైతు..

## పొట్ట దశకు వచ్చిన పంటను వదలలేకే కిరాయితో పొలానికి నీళ్లు అందజేత

## రైతు గోస పట్టించుకోని అధికారులు..హరి గోసపడుతున్న రైతులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తనకు ఉన్న వ్యవసాయ క్షేత్రంలో బోర్లు ఎండిపోయి, బావులలో నీరు లేక, వస్తాయనుకున్న ఎస్సారెస్పీ జలాలు రాక పొట్ట దశకు వచ్చిన పంట ఎండిపోతుందని తీరా నోటికాడికి వచ్చిన పంటను వదులుకోలేక కిరాయి ట్యాంకర్లతో, ప్రైవేటు వ్యక్తుల బోర్ల నుండి నీటిని కొనుగోలు చేసి ఒక మహిళా రైతు తన పొలానికి నీటిని అందిస్తున్న సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్ళగా మండల కేంద్రానికి చెందిన సాబాది రాజేశ్వరి అనే మహిళా రైతు తనకున్న మూడెకరాల పొలంలో వరి పంటను సాగు చేయగా, ఇప్పటివరకు తన పొలంలో గల బోరుతో నీటిని అందించింది.కానీ ఇప్పుడు రోజురోజుకూ పెరుగుతున్న ఎండలకు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు నుండి నీరు రాక ఇటు ఎస్సారెస్పీ కాలువల ద్వారా ప్రతి ఏటా వచ్చేటువంటి నీరు రాక తాను పండించిన మూడు ఎకరాల పొలం ఎండిపోతుంటే చూసి ఊరుకోలేక కిరాయి ట్యాంకర్లతో నీటిని కొనుగోలు చేసి తన పొలానికి పారిస్తున్నట్లు మహిళా రైతు తన గోడును తెలిపారు.రైతులు తమ పంట పొలాలకు ఎస్ఆర్ఎస్పీ జలాలను విడుదల చేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో అనేకసార్లు ధర్నాలు నిర్వహించారు.అయినా చుక్కనీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతుబంధు రాక, రైతు భరోసా లేక, వేసిన పంటలు పండక రైతులు అన్ని విధాల నష్టపోతున్నారని, రైతులను ఆదుకునే నాధుడే కరువయ్యాడని మండల రైతులు, మహిళా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ నిర్లక్ష్యాన్ని విడనాడి రైతులకు కావలసిన ఎస్సారెస్పీ జలాలను విడుదల చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని కోరారు.

# విద్యార్థులకు భోజనం ప్లేట్ల పంపిణీ

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని తాళ్లమల్కాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో మామిడి అశ్రిత జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం ప్లేట్లు, చాక్లెట్స్‌ను అందచేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. మా ఫౌండేషన్ నిర్వాహకులు మామిడి సౌజన్య లక్ష్మణ్ గౌడ్‌లను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం గోవిందునాయక్, వీరస్వామి, రంగయ్య, మండవ వెంకటేశ్వర్లుగౌడ్, నందిపాటి సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వాయు లింగేశ్వర ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ 9వ వార్డు పరిధిలో బీసీ కాలనీలో వాయు లింగేశ్వర దేవాలయంలో గురువారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వాయు లింగేశ్వర దేవాలయంలో లింగోద్భవ కాలంలో ఉప్పల శ్రీపాద శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉపవాస దీక్ష ఉపసంహరణ సందర్భముగా ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ అభివృద్ధికి సహకరించిన ట్రాన్స్కో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బత్తుల రామయ్యను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో బత్తుల నాగరాజు ,వేముల శ్రీకాంత్, బండారు రామాంజనేయులు, బండారు శ్రీనివాస్, బండారు కృష్ణ, బత్తుల నాగ భాస్కర్, బండారు రామసాయి, బత్తుల శ్రీకాంత్ ,తమ్మిశెట్టి విజయకాంత్ ,తమ్మిశెట్టి చిరంజీవి పాల్గొన్నారు.

# నారాయణరావు మృతి పార్టీకి తీరనిలోటు



గరిడే పల్లి,మేజర్‌న్యూస్ః రిటైర్డ్ ఉపాధ్యాయులు పోటు నారాయణరావు మృతి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు అన్నారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామానికి చెందిన పోటు నారాయణరావు (70) అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా కనకరావు నారాయణరావు మృతదే హాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణరావు తన కాలేజీ రోజుల్లోనే విప్లవ విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) లో పనిచేస్తూ విద్యార్థి సమస్యల పట్ల అనేక పోరాటాలు చేశారని, ఆ తరువాత కూడా సిపిఐ(ఎంఎల్) పార్టీకి అండగా నిలిచారన్నారు. ఒకానొక సందర్భంలో తన ఉద్యోగం పోయిన పర్వాలేదు కానీ నేను పార్టీకి కట్టుబడి ఉంటానని అనేవారని తెలిపారు. ఉద్యోగం చేస్తున్న సందర్భాల్లో తనపై అనేక నిర్బంధాలను ప్రయోగించిన వెనుకాడ లేదని కొనియాడారు.నారాయణరావు ఆశయాలను ముందుకు తీసుకపోవడమే ఆయనకు నిజమైన నివాళులని తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) సీనియర్ నాయకులు మాశెట్టి అంజయ్య, చనగాని పెద్ద సాంబయ్య,లక్ష్మయ్య, కామళ్ల నవీన్, శ్రీను,హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మేకల నాగేశ్వరరావు,సిపిఎం నాయకులు యానాల సోమయ్య,బిఆర్ఎస్ నాయకులు దేవరం బాలకృష్ణ,అంబటి వె ంకట య్య,పోటు దుర్గారావు,పోటు వెంకటేశ్వర రావు, గుండు నాగేశ్వరరావు,వల్లపుదాసు లచ్చయ్య పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోలీస్ కబడ్డీ పోటీలకు ఎంపికైన వంశీ



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన దారముళ్ళ వెంకటయ్య సైదమ్మ దంపతుల కుమారుడు దారముళ్ళ వంశీ జాతీయస్థాయి పోలీస్ కబడ్డీ పోటీలకు ఎంపికైనాడు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ కబడ్డీ పోటీలలో వంశీ తన క్రీడా ప్రతిభతో తెలంగాణ పోలీస్ టీమ్ తరపున ఎంపికైనే క్రీడా శిఖరంగా ఉన్నారు. మార్చి 2 నుండి 6 వరకు పంజాబ్ రాష్ట్రంలో జరగ నున్న జాతీయస్థాయి పోలీస్ కబడ్డీ పోటీల్లో వంశీ పాల్గొనున్నాడు. దారముళ్ల వంశీ ఎంపిక పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై..



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తపస్ బలపరచిన ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ చివ్వెంల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా నాయకులు కర్నాటి కిషన్, డి లింగస్వామి, మండల పార్టీ అధ్యక్షులు మాధవరం అనిల్, జిల్లా నాయకులు పేర్వాల లక్ష్మణ్ రావు, కిషన్ మోర్చా జిల్లా అద్యక్షులు ధరావత్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకులు రమావత్ మంగ్తా నాయక్, జిల్లా నాయకులు రాచకొండ రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జంపాల వెంకటేశ్వర్లు, యువ మోర్చా అధ్యక్షులు చిట్టిబాబు, గ్రామశాఖ అధ్యక్షులు వీరస్వామి, జంపాల అజయ్‌కుమార్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోగుల వీరబాబు, ధరావత్ ఆలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాగులపహాడ్ జాతరలో అన్నదానం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని నాగులపహాడ్ శ్రీత్రికుటేశ్వర ఆలయంలో రెండవ రోజు జాతరకు వచ్చిన భక్తులకు శుక్రవారం సంకరమద్ది చక్రారెడ్డి లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు, కోడళ్ళు సంకరమద్ది పుల్లారెడ్డి సుజాత, దామోదర్ రెడ్డి, వరలక్ష్మి, ఇంద్రారెడ్డి, అరుణ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానములకన్నా అన్నదానం గొప్పదని శ్రీత్రికుటేశ్వర ఆలయంలో అన్నదానం చేయడం చాలా పుణ్యఫలమని జాతరకు వచ్చిన భక్తులకు వివిధ గ్రామాల ప్రజలకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మనమళ్లు, మనవరాలు కిరణ్ రెడ్డి విజయ, సందీప్‌రెడ్డి ప్రణీత, రవి కిరణ్ రెడ్డి రజిత, అంబాల కిషోర్ కవిత, ఉమా ఫణీధర్ రెడ్డి, త్రికుటేశ్వర దేవాలయ ఉత్సవ కమిటి చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, వైస్ చైర్మన్ ఒగ్గు దేవయ్య, గౌరవ అధ్యక్షులు కొండ జానకిరాములు గౌడ్, సంకరమద్ది దామోదర్ రెడ్డి, పాలకూరి రవి, ప్రధాన కార్యదర్శి మీసాల సోమయ్య, గాజుల నాగయ్య, కోశాధికారి ఒగ్గు సతీష్, కార్యదర్శులు ఎదుల రాంరెడ్డి, కందుకూరి నరేష్, కుక్కడపు నాగరాజు గౌడ్, ఒగ్గు సైదులు, ఆడెపు మహేష్, మీసాల రమేష్, మచ్చ బక్కయ్య, సంకరమద్ది జగ్గారెడ్డి, సహాయ కార్యదర్శి కుర్రి శ్రీను, నారాయణ వెంకటరెడ్డి, మీసాల ఇంద్రయ్య, మామిడి మల్సూర్, మీసాల వెంకన్న పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. పోలింగ్ తీరును పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు. గురువారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గల పోలింగ్ స్టేషన్ నెంబర్ 124,యాదగిరిగుట్ట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ స్టేషన్ నెంబర్ 128, పోచంపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గల పోలింగ్ స్టేషన్ నెంబర్ 137 పరిధిలో జరుగుతున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణను జిల్లా కలెక్టర్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 97.54 శాతం ఓట్లు వేసినట్లు తెలిపారు. పోలింగ్ సెంటర్ ఆవరణలలో ఇలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు చేపట్టకుండా డిసిపి ఎం.రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించినట్లు అయన తెలిపారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తోరణ పూజ



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ మాన్ మానేపల్లి రామారావు ద్వార తోరణ పూజ నిర్వహించి యాగశాల ప్రవేశం చేశారు.ఆలయంలోని యాగశాలలో చతుస్థానార్చన మూర్తి కుంభ హెూమములు నిర్వహించారు. అనంతరం ఇష్టి యాగశాలలో సకల శత్రు బాధలు రోగ నివారణకు ధన్వంతరి ఇష్టి హవనమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆశీర్వాదాలు గైకొన్నారు. శ్రీవారు ఉభయ దేవరులతో కలిసి స్వర్ణ కల్పవృక్ష వాహనం మీద కొలివిదీరి ఆలయ తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తుల కోరిన కోరికలను అనుగ్రహించినారు.

# కోదాడ డివిజన్‌లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ డివిజన్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయం నాలుగు గంటల వరకు మొత్తం పోలింగ్ 95.22 శాతం నమోదయింది. ఇందులో 420 మంది పురుషులు కాగా మహిళలు 258 మంది మొత్తం 678 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



### కాశీ విశ్వేశ్వర దేవాలయంలో

# ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**- కాశి నుండి తెచ్చి స్థాపించిన ఏకైక శివలింగం**

**- ఒకేసారి 11,116 దీపాలను వెలిగించి పులకించిపోయిన భక్తులు**

**- నల్గొండ జిల్లాలోనే ఏకైక కాశి శివలింగం**

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో కాశీ విశ్వేశ్వర దేవాలయంలో మహ శివరాత్రి పర్వదిన వేడుకలను బుదవారం రాత్రి గుడి నిర్మాణ దాత పొద్దుటూరి వీరేశం గుప్తా శైలజ కుమారులు రోహిత్ గుప్తా అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 2017 సంవత్సరం నుంచి ఆనవాయితీగా మహ శివరాత్రి పర్వదినాన నల్గొండ జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా గుడి నిర్మాణ దాత పొద్దుటూరి వీరేశం గుప్తా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 11,116 దీపాలను భక్తులు వెలిగించి దీపారాధన చేయడం చాలా విశేషం. ఈ కార్యక్రమానికి చూడటానికి భక్తులు స్వచ్ఛందంగా ఆలయ ప్రాంగణానికి చేసుకోని స్వామీ అనుగ్రహం పొందుతున్నారు.కోరిన వారికి కొంగు బంగారంగా నిలిచే కాశీ విశ్వేశ్వర దేవాలయానికి గ్రామస్తులు, చుట్టూ పక్క గ్రామాలు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తన భక్తుని చాటుకుంటున్నారు. మహ శివరాత్రి పర్వదినాన నామాపురం గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం నుండి పిల్లలు పెద్దలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొనదం చూపరులను ఆకట్టుకుంది. పూజ కార్యక్రమం అనంతరం వీరేశం గుప్తా వచ్చిన భక్తులకు ప్రతి ఒక్కరికి సుమారు 300 రూపాయల పైన సంబంధించిన ఫలాలను భక్తుల అందించి వారి మన్ననలు పొందడం మరో విశేషం.ముందుగా మహ శివరాత్రి పర్వదిన వేడుకలు వచ్చిన గ్రామానికి వచ్చిన పొద్దుటూరి వీరేశం గుప్తా కుటుంబ సభ్యులను మహాలక్ష్మి దేవాలయం వద్ద ఘనంగా సన్మానించి పూల మాలలు వేసి భాజ భజంత్రీల ద్వారా దేవాలయం వద్దకు ఘన స్వాగతం పలుకుతూ తోడ్కొని వెళ్ళారు. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ





కార్యక్రమంలో మహేశ్వరం వెంకటేశ్వర్లు, మారోజు భాస్కర్,కంచుకట్ల గణేష్, కంచుకట్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ భీమనపల్లి రాములు, పన్నాల వెంకటేష్, మర్రి దయాకర్, కంచుకట్ల సుభాష్, మహేశ్వరం సురేష్, కంచుకట్ల రామకృష్ణయ్య, కంచుకట్ల వరప్రసాద్,చనగొని యాదయ్య, జాజుల యాదయ్య, ముత్యాల మల్లయ్య, తోటకూరి వీరయ్య, ఐతరాజు జంగయ్య, ఐతరాజు మల్లయ్య, జాజుల చిన్న వెంకటయ్య, భీమనపల్లి రాములు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

## ఆలయ ఈవో ఏ.భాస్కరరావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని ఈవో భాస్కరరావు తెలిపారు. గురువారం ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు వీఐపీలకు, ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రికలు పంపించామని అన్నారు. ఇంకా ఎవరైనా వీఐపీలు మిగిలి ఉంటే వాళ్ళందరికీ కూడా పంపిస్తున్నామని అన్నారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర గవర్నర్ను కూడా ఆహ్వానించనున్నమని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలైన స్వామివారి ఎదుర్కోలు, కళ్యాణం, రథోత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని చెప్పారు. మార్చి 7వ తేదీ శుక్రవారం స్వామివారి ఎదుర్కోలు, 8వ తేదీ శనివారం రోజున స్వామి వారి కళ్యాణం మహెూత్సవం అంగరంగ వైభవంగా జరగనుందని అన్నారు. 9వ తేదీ ఆదివారం రోజున రాత్రి 8 గంటలకు స్వామివారి దివ్య విమాన రథోత్సవం ప్రారంభం అవుతుందని తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను మార్చి ఒకటో తేదీ నుండి పదవ తేదీ వరకు ఏర్పాటు చేసామని చెప్పారు. ఒకటవ తేదీ నుండి మూడో తేదీ వరకు సాయంత్రం 6 గంటల నుండి తొమ్మిది గంటల వరకు సహస్రావధాని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు గారిచే నృసింహ వైభవం ఆధ్యాత్మిక ప్రవచనం ఏర్పాటు చేశామని చెప్పారు. అదేవిధంగా మార్చ్ నాలుగో తేదీన ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవ పెద్ది సురేష్ చే భక్తి సంగీత విభావరి , ఫిబ్రవరి మార్చ్ 5వ తేదీన ప్రముఖ గాయని శ్రీమతి తేలు విజయ చే భక్తి సంగీత కార్యక్రమం , అదే విధంగా మార్చి ఆరవ తేదీన శాస్త్రీయ సంగీత విద్వాంసులు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ చే అన్నమాచార్య సంకీర్తన విభావరి, మార్చి ఏడవ తేదీన పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ చే భక్తి సంగీత విభావరి , మార్చి 9వ తేదీన సంగీత దర్శకులు రామాచార్యులు చే భక్తి సంగీత విభావరి తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా లైవ్ మ్యూజిక్ షోను ఏర్పాటు చేశామని ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఎలాంటి టోల్ ఫీజు లేకుండా వాహనాలను కొండపైకి అనుమతించనున్నామని తెలియజేశారు. టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలను కొండపైకి ఉచితంగా అనుమతించడం వల్ల సామాన్య భక్తులందరూ కొండపైకి చేరుకొని స్వామివారిని సులువుగా దర్శించుకునే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు సుమారు 2000 మంది వరకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇంకా ఎక్కువ మంది వచ్చినా అన్నదానాన్ని నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. భక్తులు పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకోవాలని అన్నారు. ప్రతి సామాన్య భక్తుడికి స్వామివారి దర్శన భాగ్యం కల్పించడంతోపాటు, భక్తులంతా బ్రహ్మోత్సవాలను దగ్గరగా తిలకించే అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. క్షేత్ర వైభవాన్ని స్వామివారి మహత్యాన్ని తెలియజేసేలా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు పార్కింగ్ , మంచినీరు, వసతి సౌకర్యాలు కల్పించేందుకు ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేకభద్రతా ఏర్పాట్లను నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు స్థానికులు, భక్తులు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈవో భాస్కరరావు కోరారు.